ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :166 శనివారం ఏప్రిల్ 11 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## మెదక్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో రోజు రోజుకు మితి మీరిపోతున్న ఆగడాలు

# ఆ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్....

### -మెదక్ జిల్లా మెదక్ సెక్రెటరీ ఆర్టీఓ రవాణా శాఖలో అవినీతి 'కోడ్' భాష! సామాన్యుడి రక్తం పీల్చుతున్న వసూళ్ల దందా!




(తెలంగాణ స్టేట్ బ్యూరో, ప్రత్యేక కథనం, మెదక్ జిల్లా )// (మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కథనంలో భాగంగా ): మెదక్ జిల్లా సెక్రెటరీ ఆర్టీఓ రవాణా శాఖ కార్యాలయం నేడు అవినీతికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. సామాన్యుల నుండి డబ్బులు గుంజుతూ, ఇక్కడ ప్రతి పనికి ఒక రేటు అంటూ అక్రమ వసూళ్లకు అడ్డాగా మారిపోయింది. ఈ కార్యాలయంలో అధికారులకు, సిబ్బందికి చట్టాల కంటే 'కోడ్' భాష, 'సంఖ్యలు' మాత్రమే ముఖ్యం. 'ఫైల్ పై కోడ్' పేరుతో సాగుతున్న ఈ అక్రమ దందా, సామాన్యుడి నరనరాన డబ్బులు గుంజుతూ, ప్రజలను నిస్సహాయ స్థితిలోకి నెట్టేస్తోంది. **'కోడ్' భాషలో అవినీతికి అంకురార్పణ!?** మెదక్ జిల్లా మెదక్ సెక్రెటరీ ఆర్టీఓ రవాణా శాఖ కార్యాలయంలో దరఖాస్తుదారుల పత్రాలను ముందుగా చూడరు, దానికి బదులుగా దరఖాస్తు వెనకాల ఉన్న సంఖ్యను మాత్రమే చూస్తారు. ఈ 'కోడ్' భాషలోనే కార్యాలయంలోని అధికారులు, బ్రోకర్లు మాట్లాడుకుంటారు. ప్రతి ఫైల్‌కు ఒక ప్రత్యేకమైన 'కోడ్' )వేస్తారు. ఈ కోడ్ సంఖ్యను బట్టి ఫైల్ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. వారి భాషలో సరైన 'కోడ్' ఉంటేనే చకచకా పని పూర్తవుతుంది. 'కోడ్' తప్పు అయితే ఎన్ని రోజులు తిరిగినా, ఎంత మంది చెప్పినా అ పని పూర్తివ్వదు. మెదక్ జిల్లా మెదక్ సెక్రెటరీ ఆర్టీఓ రవాణా శాఖ కార్యాలయంలో ఒక 'కోడ్‌కు' ఉన్న విలువ మనుషులకు, వారి అవసరాలకు లేకపోవడం దారుణం. అక్కడ దళారులను, బ్రోకర్లను కలిసి అమ్యామ్యాలు మాట్లాడుకుని, 'కోడ్' వేస్తేనే ఇక్కడ కార్యాలయంలో పని పూర్తవుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పత్రాలన్నీ సక్రమంగా ఉన్నా కూడా పని జరగదు. అవినీతి ఇక్కడ మూడు పువ్వులు, ఆరు కాయలుగా విలసిల్లుతోంది. అధికారుల కనుసన్నల్లోనే**దళారుల వ్యవహారం: అధికారులు కళ్ళు మూసుకున్నారా?** మెదక్ జిల్లా మెదక్ సెక్రెటరీ ఆర్టీఓ రవాణా శాఖ కార్యాలయంలో ప్రతి పనికి ఒక రేటు ఉంటుంది. ఒక్కో పనికి ఒక్కో అధికారిని కలవాల్సి ఉంటుంది. సాక్షాత్తు కౌంటర్‌లోని అధికారి కూడా దరఖాస్తు వెనుక వైపు 'మీ బ్రోకర్ ఎవరు, అతని పేరు కోడ్ రూపంలో రాయమని' అడుగుతారు. ఒకవేళ దరఖాస్తుదారుడు నేరుగా వచ్చామని చెప్తే, దరఖాస్తు ఏదో ఒక కారణంతో పక్కకు వెళ్ళిపోతుంది. కింది స్థాయి ఉద్యోగులను గాడిలో పెట్టాల్సిన అధికారులే అవినీతికి పాల్పడితే, సిబ్బంది సరైన మార్గంలో ఎలా నడుస్తారు? అందుకే మెదక్ జిల్లాలో రవాణా శాఖ కార్యాలయం అవినీతికి అడ్డాలుగా మారిపోయాయి. వాహనదారులు లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్లు, పాత వాహనాలకు నంబర్లు వంటి ఏ పనులు చేయించు కోవాలన్నా నేరుగా ఆర్టీఓ కార్యాలయంలోకి వెళితే పనులు కావడం లేదు. డ్రైవింగ్ సరిగ్గా రాకపోయినా, వాహనాలు ఉండి లైసెన్సులు లేకపోయినా, దళారుల వద్దకు పోయి వారు చెప్పిన 'ఫీజులు' చెల్లిస్తే పనులు అయిపోతాయి. ఈ తంతు మొత్తం అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. **పాతుకుపోయిన అక్రమ వసూళు ల్లు: అధికారులకు వాటాలు!** మెదక్ జిల్లా సెక్రెటరీ ఆర్టీఓ రవాణా శాఖ కార్యాలయం అవినీతికి అలవాటుపడ్డ రవాణా శాఖ అధికారుల అక్రమ ఆదాయం రోజుకు కొన్ని లక్షల్లో పైమాటే అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయ పరిసరాల్లోని ఏజెంట్ల ద్వారా పనులు చక్కబెడుతున్న అధికారులు, వారి స్థాయిని బట్టి వాటాలు పంచుకుంటున్నట్లు సమాచారం. కొన్నేళ్లుగా ఈ లంచాల వ్యవహారం అటెండర్ నుండి అధికారి వరకు యథేచ్ఛగా సాగుతోందనేది బహిరంగ రహస్యం. అయినప్పటికీ, అధికారుల అక్రమ దందాపై శాఖాపరంగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనర్హం. మెదక్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న కొంత మంది ఉద్యోగులు కొన్ని ఏళ్లుగా ఇక్కడే పని చేస్తూ పాతుకుపోయారు. డిపిఓ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కు కూడా వీరే చెప్పింది ఫైనల్ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. బాస్‌లు కూడా కింది స్థాయి ఉద్యోగులతో చేతులు కలపడంతో ఈ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుంది. **అడిగినంత ఇవ్వాల్సిందే! వాహనదారులపై అదనపు భారం!**లిమెదక్ జిల్లా రవాణా శాఖలో వాహనదారులకు లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్లు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ వంటి కార్యకలాపాల కోసం ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉన్నాయి. కానీ, ఏజెంట్ల ద్వారా వెళ్తేనే ఎలాంటి పనైనా వెంటనే పూర్తయ్యే అవకాశం ఉంది. ఇందు కోసం ఏజెంట్ కు అడిగినంత ముట్టజెప్పాల్సిందే. వీటికి తోడు వాహనాల ఫిట్‌నెస్‌లు, పేర్ల మార్పిడిలకు కూడా అదనంగా గుంజుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు. జిల్లాలో ఇసుక, గ్రానైట్ రవాణా చేసే లారీలు పెద్ద సంఖ్యలో తిరుగుతున్నాయి. ఓవర్‌లోడ్‌తో ప్రయాణిస్తున్నందున రోడ్లు దెబ్బతినడంతో పాటు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వీటిని నివారించేందుకు అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించాలి. కానీ, లారీ యాజమానుల నుంచి నెలవారీ మామూళ్లు వసూళ్లు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మెదక్ జిల్లాలో ఉన్న కొంత మంది అధికారులకు, ప్రజాప్రతినిధులకు నెలవారీగా మామూళ్లు ముట్టజెప్పుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. **జిల్లా కలెక్టర్, అవినీతి నిరోధక శాఖ దృష్టి సారించాల్సిన సమయం ఆసన్నమైంది!**ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి, ఏసీబీ, విజిలెన్స్ అధికారులు మెదక్ జిల్లా రవాణా శాఖ అక్రమ వసూళ్ల పరంపరపై దృష్టి సారించి తక్షణమే చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా ప్రజలు కోరుతున్నారు. ప్రజల కష్టార్జితాన్ని దోచుకుంటున్న ఈ అవినీతి వ్యవస్థపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది **వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో**








# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో దొరికితే... వాహనం సీజ్ చేసే అధికారం పోలీసులకు లేదు

## పోలీస్ శాఖకు సూచించిన తెలంగాణ హైకోర్టు



(మనప్రజాప్రతినిధి//ఏప్రిల్ 10):ఎవరైనా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో దొరికితే వారి వాహనం సీజ్ చేసే అధికారం పోలీసులకు లేదని మరోసారి స్పష్టం చేసిన తెలంగాణ హైకోర్టు ఒకవేళ వాహనంలో మద్యం సేవించని వారు ఎవరూ లేకపోతే, ఆ వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు పంపించకుండా, సదరు వ్యక్తుల స్నేహితులు లేదా బంధువులకు ఫోన్ చేసి, వారికి వాహనాన్ని అప్పగించాలని హైకోర్టు సూచన.

# దొమ్మాట గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి



(మనప్రజాప్రతినిధి//ఏప్రిల్ 10):సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని దొమ్మాట గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. గ్రామ ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ఈ పనులు గ్రామాభివృద్ధికి తోడ్పడనున్నాయి. రోడ్ల నిర్మాణంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దొమ్మాట గ్రామ సర్పంచ్ దేవిగారి అంజయ్య, ఉపసర్పంచ్ రేవతి రాజశేఖర్ పాల్గొని రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించి పరిశీలించారు. గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని వారు తెలిపారు.అలాగే బి ఆర్ ఎస్ దౌల్తాబాద్ యూత్ అధ్యక్షులు నర్ర రాజేందర్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి పాలకవర్గం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సీసీ రోడ్ల నిర్మాణంతో దొమ్మాట గ్రామంలో రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు వర్షాకాలంలో ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులు తొలగనున్నాయి. గ్రామ ప్రజలు ఈ అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి



మనప్రజాప్రతినిధి//చేగుంట ఏప్రిల్ 10:చేగుంట పట్టణ కేంద్రం తో పాటు బోనాల లో ప్రభుత్వం ప్రత్యేకంగా రైతుల కోసం ఏర్పాటు చేసిన ధాన్యం సేకరణ కేంద్రం ను గ్రామ సర్పంచ్ అధికారులతో కలిసి ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి , అనంతరం పట్టణ సర్పంచ్ సంద్రుగు ప్రవంతి సతీష్, చేగుంట ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను 50 పడకల ఆస్పత్రిగా నిర్మిం చాలని వినతి పత్రం అందించారు, అనంతరం రైతుల ఉద్దేశించి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటను దళారులకు కాకుండా, ప్రభుత్వ ఐకెపి కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని దళారులను అమ్మి మోస పోవద్దన్నారు రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాల్ కు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం చేగుంట ఎఎంసి ఛైర్మెన్ తాడేం వెంగళరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, చేగుంట సర్పంచ్ సంద్రుగు ప్రవంతి సతీష్, ఉపసర్పంచ్ రఫీ, ఎఎంసి డైరెక్టర్లు స్టాలిన్ నర్సింలు, శ్రీనివాస్, బాల్ రెడ్డి, అన్నం ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షులు ఎం .శ్రీనివాస్, వడియారం సర్పంచ్ సాయి కుమార్ గౌడ్,సీనియర్ నాయకులు అయిత పరంజ్యోతి,యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, నదిమ్,జగన్ గౌడ్,గ్రామ వార్డు సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# ఐకేపీ కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్



మనప్రజాప్రతినిధి//చేగుంట ఏప్రిల్ 10:చేగుంట మండలం చందాయిపేట్ గ్రామం లో ఐకేపీ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం నాడు గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వడ్లను కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. దళారులకు ధాన్యం అమ్మిమోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్, అన్నం ఆంజనేయులు, గ్రామ సెక్రటరీ కృష్ణ, జి పి ఓ, రాత్నకుమారి,ఏపీఎం దుర్గ ప్రసాద్, సీసీ స్వామి,ఏ ఈ ఓ భువనేశ్వరి, వి ఓ ఏ స్వామి,వార్డ్ మెంబెర్స్, గ్రామ రైతులు, ఆనందాస్ ఆంజనేయులు, ఆక్బార్, మధు, మల్లేష్, రాజు,ఆశా వర్కర్స్, వివో లీడర్స్,తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టు...




మెదక్‌జిల్లా//మనప్రజాప్రతినిధి: మెదక్ జిల్లా అధ్యక్షుడు బండి గోపాల కృష్ణ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి బండ నరేందర్, మెదక్ పట్టణ అధ్యక్షులు నిమ్మల నాగులు, గోదాల కృష్ణ, పట్టణ నాయకులు సున్నం నరేష్, తలారి సంతోష్, గోదాల మల్లేశం, అల్లుడు కుమార్, ఇప్ప రమేష్, వెలమ కన్నా శేఖర్, అంకం కృష్ణ, లక్ష్మణ్, హరి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# సిద్దిపేట పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ పోలీస్ సేవలు ఎక్కడ.?

## కూరగాయల మార్కెట్ వద్ద టైంపాస్ చేస్తున్న అధికారులు



మనప్రజాప్రతినిధి//సిద్ధిపేట,ఏప్రిల్ 10):సిద్దిపేట పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు తీవ్రమవుతున్నప్పటికీ ట్రాఫిక్ పోలీసులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా పట్టణంలోని కూరగాయల మార్కెట్ ప్రాంతంలో భారీగా వాహనాల రద్దీ ఏర్పడుతున్నప్పటికీ ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూరగాయల మార్కెట్ వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటోలు, బైకులు, కార్లు అడ్డంగా నిలిపివేయడంతో రోడ్డు పూర్తిగా దిగ్బంధం అవుతోంది. దీంతో పాదచారులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. అత్యవసర వాహనాలు కూడా ట్రాఫిక్‌లో చిక్కుకుని ఆలస్యమవుతున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో ట్రాఫిక్ నియంత్రణ చేయాల్సిన అధికారులు మాత్రం మార్కెట్ ప్రాంతంలో సెల్‌ఫోన్లలో నిమగ్నమై టైంపాస్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలకు ఇబ్బందులు కలిగినా పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.సిద్దిపేట పట్టణం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా కూరగాయల మార్కెట్ వద్ద శాశ్వత ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, అక్రమ పార్కింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

# శిశువుల మెదడు వికాసంపై ప్రత్యేక దృష్టి




మనప్రజాప్రతినిధి//చేగుంట ఏప్రిల్ 10:మెదక్ పట్టణ కేంద్రంలోని రామాలయంలో పోషణ పక్షవాడ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. 8వ పోషణ పక్షవాడ కార్యక్రమాలు ఏప్రిల్ 9 నుండి 23, 2026 వరకు నిర్వహించ బడుతున్నాయి. “శిశువు జీవితంలోని తొలి ఆరు సంవత్సరాల్లో మెదడు వికాసాన్ని గరిష్టంగా అభివృద్ధి చేయడం” అనే కేంద్ర థీమ్‌తో ఈ కార్యక్రమాలు కొనసాగు తున్నాయి. పోషకాహారం ప్రాముఖ్యతపై అవ గాహన కల్పించడం, గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. అధికారులు మాట్లాడుతూ..... సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, ప్రతి కుటుంబం పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.పోషణ అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పక్షవాడ కార్యక్రమాలు తల్లి మరియు శిశు ఆరోగ్యంపై అవగాహన పెంపు లక్ష్యంగా కొనసాగుతున్నాయి. ఈ సంవత్సరం పోషణ పక్షవాడలో భాగంగా తల్లి & శిశు పోషణ, 03 సంవత్సరాల పిల్లల మెదడు అభివృద్ధికి ప్రారంభ ప్రేరణ, 36 సంవత్సరాల పిల్లలకు స్క్రీన్ టైమ్ తగ్గింపులో తల్లిదండ్రులు మరియు సమాజం పాత్ర, అంగన్‌వాడీల బలోపేతానికి సమాజ మద్దతు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. కార్యక్రమాల్లో భాగంగా స్థానిక పోషకాహార గర్భిణీల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు, సమాజంతో కలిసి పోషణ ర్యాలీలు నిర్వహించబడనున్నాయి.అదేవిధంగా, గర్భిణీలు సరైన ఆహారం తీసుకోవడం, పుట్టిన గంటలోపు తల్లిపాలు ఇవ్వడం, మొదటి ఆరు నెలలు మాత్రమే తల్లిపాలు ఇవ్వడం, అనంతరం పోషకాహారంతో అనుబంధ ఆహారం అందించడం వంటి అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ కౌన్సిలర్లు, అంగన్‌వాడీ వర్కర్లు , పోషణ అభియాన్ కోఆర్డినేటర్, సూపర్వైజర్లు మరియు సీడీపీఓ లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లులు ప్రారంభించిన సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి



మనప్రజాప్రతినిధి//చేగుంట ఏప్రిల్ 10:చేగుంట పట్టణ కేంద్రం లో పట్టణానికి చెందిన లబ్ధిదారుడు దాసరి పద్మ, కృష్ణ దంపతుల ఇందిరమ్మ ఇళ్లను సర్పంచ్ సంద్రుగు ప్రవంతి సతీష్ తో కలిసి శుక్రవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు, రాష్ట్ర ప్రజా ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, సి హెచ్ శ్రీనివాస్ రెడ్డికి,నాకు ఇల్లు రావడానికి కృషి చేసిన మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ కి, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన రెండున్నరసంవత్సరాలలో మన దుబ్బాక నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేద కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చాము అని అన్నారు. అతిత్వరలోనే చేగుంట పట్టణంలో కూడా 50 ఇళ్లకు శ్రీకారం చుట్టబోతున్నాము అని అన్నారు. గత ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమం పక్కకు పెట్టి కమిషన్ ల కోసం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది అని అన్నారు.. ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక సంక్షేమాలను పేద ప్రజలకు అందించి వారి ఆశీర్వాదాలు అందుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎఎంసి ఛైర్మెన్ తాడేం వెంగళరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, బోనాల సర్పంచ్ సుకన్య నాగులు, ఉపసర్పంచ్ నాగరాజు, ఎఎంసి డైరెక్టర్ బాల్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు ఎం .శ్రీనివాస్, వడియారం సర్పంచ్ సాయి కుమార్ గౌడ్,యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,గ్రామ వార్డు సభ్యులు నాగులు, నరేశ్,భూపతి, చిన్న శివునూరు ఉపసర్పంచ్ బొల్ల ప్రశాంత్,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# కాలభైరవ్వునికి కూష్మాండ దీపారాధన



సదాశివపేట ఏప్రిల్ 10 //(మన ప్రజాప్రతినిధి): సదాశివపేట మండలంలోని అరుర్ గ్రామ శివారులో కొలువైన శ్రీ కాలభైరవ స్వామి కి అత్యంత ప్రతికరమైన రోజు కలాష్టమి సందర్భంగా స్వామి వారికి విశేష పూజలు నిర్వహించిన భక్తులు, కాలభైరవ స్వామి ఆలయ పూజారి మదుపతి సంతోష్ స్వామి ఉదయాన్నే స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి,ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం భక్తులు ఈరోజు కలాష్టమి సందర్భంగా శ్రీ కాలభైరవ స్వామి,మహాలక్ష్మి ,కుబేర స్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఆలయంలో కుష్మాండ దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి మదుపతి సంతోష్ స్వామి మాట్లాడుతూ ఈరోజు విశేషంగా ఆ కాలభైరవ స్వామిని దర్శించుకుని స్వామి ముందు దీపారాధన చేయడం వల్ల సకలపాపాలు తొలిగి ఆయురారోగ్యలు, భోగభాగ్యాలు, నర దిష్టితొలగి, ఆయురారోగ్యాలతో ఉంటారని అపారమైన నమ్మకం అని అన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజల కాకుండా దూర ప్రాంతాల నుండి సైతం భారీగా భక్తులు పాల్గొన్నారు.

# జనగామ నియోజకవర్గ సమీక్షా సమావేశంలో పాల్గొన్న కొమ్మూరి




మనప్రజాప్రతినిధి//జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం, జనగామ నియోజకవర్గ సమీక్షా సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా,మండల,గ్రామ కమిటీల నియామకాలపై సమగ్రంగా చర్చించి, సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు,ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్,సూర్యాపేట డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య,జనగామ డీసీసీ అధ్యక్షులు లకావత్ ధన్వంతి,సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తూంకుంట అంక్ష రెడ్డి,మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# ఆపరేషన్ రోప్ ను సమర్ధవంతంగా అమలు చేయాలి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ.జిల్లాలోని ముఖ్య పట్టణాల్లో ప్రజల అవసరాల దృష్ట్యా రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణ, పునరుద్దరణ చేయాల్సిన అవసరం ఉన్నదని పోలీసు అధికారులను ఎస్పి ఆదేశించారు. శుక్రవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో డిఎస్పీ లు, సూర్యాపేట పట్టణ, కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ లు, ట్రాఫిక్ పోలీస్ లకు సమావేశం నిర్వహించిడం జరిగినది. పట్టణ కేంద్రాల్లో ట్రాఫిక్ సమస్యను అధిగమించాలని రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులను సర్దుబాటు చేయాలని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఆధునికరించాలని వాహనదారులు ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఆపరేషన్ రోప్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి పాదాచారులకు పౌరులకు వాహనదారులకు ఇబ్బందులు తొలగించాలని సూచించారు.ఈ కార్యక్రమం నందు డిఎస్పీ లు ప్రసన్న కుమార్, శ్రీనీవాస్ రెడ్డి, సూర్యాపేట కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్లు వెంకటయ్య, శివశంకర్, ట్రాఫిక్ ఎస్సైలు సాయిరాం, అంజిరెడ్డి పాల్గొన్నారు.ట్రాఫిక్ విధులను నిర్వర్తించే అధికారులు,సిబ్బంది వేసవికాలంలో తగిన జాగ్రత్తలు పాటించాలి ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి చలువ అద్దాలు, సమ్మర్ కిట్లను అందజేసిన జిల్లా కె.నరసింహ ఐపిఎస్ ఎండాకాలంలో ట్రాఫిక్ విధులను నిర్వర్తించే ట్రాఫిక్ సిబ్బంది ఎండ వేడిమి నుండి సరైన జాగ్రత్తలు పాటించాలని ఎస్పి సూచించారు. సూర్యాపేట, కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి ఎస్పీ కళ్ళజోడు పంపిణీ చేశారు. సిబ్బంది ప్రతి ఒక్కరి పనితీరు గురించి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రోడ్లపై విధులు నిర్వర్తించేటప్పుడు తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే విధంగా ఈ కిట్లను అందజేయడం జరిగిందని ఎస్పీ తెలియజేశారు. విధుల పరంగానైనా,వ్యక్తిగతంగానైనా ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎండ వేడిమి నుండి ఎప్పటికప్పుడు తమను తాము సంరక్షించుకోవాలంటే ఎక్కువగా నీళ్లు త్రాగాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పై నిత్యం ప్రజలకు అవగాహన కల్పిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకై భాద్యతగా విధులు నిర్వరించాలని సూచించారు.కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమం నందు డి.ఎస్.పి నరసింహ చారి, ఇన్స్పెక్టర్లు వెంకటయ్య, శివశంకర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఎస్సైలు సాయిరాం, అంజిరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# వనజీవి రామయ్య సినీ బృందానికి ఘన సన్మానం"



మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం,ప్రకృతి పరిరక్షకుడు, పర్యావరణ పరిపోషకుడు దరిపల్లి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా ప్రముఖ సినీ దర్శకుడు వేముగంటి దర్శకత్వంలో అర్జున పట్ల సర్పంచి లింగంపల్లి చంద్రశేఖర్ నిర్మాతగా ప్రకృతి పరిరక్షణ ఫిలిమ్స్ బ్యానర్ పై నిర్మించిన పద్మశ్రీ వనజీవి రామయ్య చిత్రానికి ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉత్తమ చలన చిత్రాలకు అందిస్తున్న గద్దర్ అవార్డు సాధించిన సందర్భంగా,ఖమ్మం,బద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పారెస్టు అధికారులు సంయుక్తంగా చిత్రం యూనిట్ సభ్యులను గత గురువారం ఖమ్మం పట్టణంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో శాలువాలతో సన్మానించారు.అనంతరం ప్రశంసా పత్రాలు అందించి,దరిపల్లి రామయ్య పర్యావరణ పరిరక్షణకు జీవితాంతం మొక్కలు నాటి న త్యాగనిరతిని కొనియాడారు.ఖమ్మం పారెస్టు అధికారి సిద్ధార్థ విక్రం సింగ్,బద్రాద్రి జిల్లా అధికారి బీమ్ నాయక్ పాల్గొనగా,సన్మానం పొందిన వారిలో చిత్ర దర్శకుడు వేముగంటి,కెమరామెన్ తోట రమణ,సిద్దిపేట జిల్లా, చేర్యాల మండలం,అర్జున్ పట్ల గ్రామ సర్పంచి మనజీవి రామయ్య చిత్ర నిర్మాత లింగంపల్లి చంద్రశేఖర్, వేచరేణి గ్రామ ఆడబిడ్డ హీరోయిన్ నాగరాణి,సినీ గేయ రచయిత ఘనయాది ఆకునూరు( మాసిరెడ్డి పల్లి) తో పాటు సినీ బృంద సభ్యులు ఉన్నారు.

# వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం పాల్గొన మంచికట్ల శ్రీనివాస్



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 9 : చేగుంట పట్టణ కేంద్రం లోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి 43 వ కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమనికి పట్టణ నికి చెందిన మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, తో పాటు పట్టణ వైశ్యులు పాల్గొన్నారు

# పోషణ్ పక్వాడ్ కార్యక్రమాలను ఉపయోగించుకోండి ధరణి



మనప్రజాప్రతినిధి//గరిడేపల్లి :ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే సేవా పక్వాడ్ కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని సూపర్వైజర్ ధరణి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పొనుగోడు గ్రామంలో అంగన్వాడి కేంద్రం - 06 లో సేవా పక్వాడ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన కుటుంబంలో నిత్యం వాడుకునే నిత్యావసర పోషక ఆహారాలు ఆకుకూరలను పండించే పద్ధతులను వివరించారు. రేషన్ ద్వారా అందించే పోర్టీ ఫైడ్ రైస్ లో ఐరన్, క్యాల్షియం సమృద్ధిగా ఉంటాయని వీటి వలన గర్భిణీ - బాలింతలు, పిల్లలకు పోషకాలు సమృద్ధిగా లభిస్తాయన్నారు. కందిపప్పులో మాంసకృత్తులు అధికంగా ఉంటాయని, రాగులు, నువ్వులు, వట్టి చేపలు, ఆకుకూరల్లో మినరల్స్ ఉంటాయని, నిమ్మ, బత్తాయి, మామిడి, టమాటా, క్యాప్సికం మొదలగు వాటిలో విటమిన్లు పుష్కలంగా లభిస్తాయని, జీడిపప్పు, బాదంపప్పు, పిస్తా లాంటి వాటిలో క్రొవ్వు పదార్థములు ఉంటాయన్నారు. అనంతరం ఏఎన్ఎం కందిమల్ల సునీత మాట్లాడుతూ వడదెబ్బకు గురైన పిల్లలు పెద్దలకు ఓఆర్ఎస్ ను తక్షణమే అందించాలన్నారు. తెల్లగా ఉండే తిను పదార్థాలు బియ్యం, చక్కెర, జొన్నలు, ఆలుగడ్డలు వీటిల్లో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయని వీటిని వీలైనంత తక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పోకల నాగమణి, ఆయా మెడిసినమెట్ల ధనమ్మ, ఆశా కార్యకర్త నందిపాటి నీలవేణి, మహిళలు, పిల్లలు, గర్భిణీ- బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట పట్టణంలో ట్రాఫిక్ రద్దీ పెరుగుతుంది




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట పట్టణవ్యాపారస్తులు రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించ కూడదని సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య తెలిపారు.జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ రెగ్యులేషన్, ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి ఆపరేషన్ రోప్ కార్యక్రమంలో భాగంగా నియంత్రణ చర్యలు చేపట్టడం జరిగింది అని పట్టణ సీఐ వెల్లడించారు. రోడ్ల ఆక్రమణలు తొలగించడం వాహనదారులకు పాదాచార్యులకు సౌకర్యం కల్పించడం ఈ ఆపరేషన్ లోపు యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. దీనిలో భాగంగా శుక్రవారం రోజు సూర్యాపేట టౌన్ కొత్త బస్టాండ్ ప్రాంగణంలో వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు రోడ్లపైకి వచ్చి వ్యాపారాలు నిర్వహిస్తూ సామాన్య ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు కలిగించకూడదని కోరారు. రోడ్ల ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని రోడ్లు ఇరుకుగా తయారవుతున్నాయని అసౌకర్యాలకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై సాయిరాం ట్రాఫిక్ పోలీసులు ఉన్నారు

# జిల్లావ్యాప్తంగా విస్తృతంగా పోలీస్ తనిఖీలు....పోలీస్ కమిషనర్




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంనేరాల నియంత్రణలో భాగంగా అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఏటియం సెంటర్లు, బ్యాంకుల పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించారు. అర్ధరాత్రి వేళలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలను, వాహనాలను తనిఖీ చేశారు. అదేవిదంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా ఇసుక, గంజాయి , రేషన్ బియ్యం వంటి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. అదేవిధంగా మద్యం మత్తులో వాహనాలు వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథంలో డ్రంక్ అండ్ తనిఖీలు ముమ్మరం చేశారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేశారు. దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలను కట్టడి చేసేలా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానిత వ్యక్తులు గాని, వాహనాలు గాని తారసపడితే వాటి గురించి పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు.





## నెలాఖరుకు 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశానికి సిద్ధం చేయాలి...




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలివేగంగా నిర్మాణ పనులు జరిగేలా చర్యలు చేపట్టాఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ జిల్లాలో నెలాఖరుకు 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని, ఈ దిశగా ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి, ఎంపిడిఓ లు, తహాశీల్దార్లు, హౌజింగ్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 10 వేల ఇండ్లు గృహప్రవేశాలకు లక్ష్యంగా కార్యాచరణ చేసినట్లు తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు అన్నివిధాల సహాయ సహకారాలు అందించి, లక్ష్యసాధనకు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లాలో 9199 ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లు వేసినట్లు, 2018 ఫినిషింగ్ పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. ఇట్టి ఇందిరమ్మ ఇండ్లలో 10 ఏప్రిల్ నాటికి 1439 ఇండ్లు, 17 ఏప్రిల్ నాటికి 2794 ఇండ్లు, 24 ఏప్రిల్ నాటికి 2794 ఇండ్లు, 30 ఏప్రిల్ నాటికి మిగిలిన 2973 ఇండ్లు గృహ ప్రవేశాలకు పకడ్బందీ కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో మొదటి విడతగా 16497 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసినట్లు కలెక్టర్ అన్నారు. ఇందులో 1912 ఇండ్ల నిర్మాణం ఇంకనూ ప్రారంభించలేదని, 2520 ఇండ్ల నిర్మాణాలు పూర్తయి, గృహ ప్రవేశాలు జరగగా, మిగతా ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు.వెలుగుమట్లలో మంజూరు చేసిన 311, వివిధ మండలాల్లో మంజూరు చేసిన 101 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన ప్రారంభించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందించాలని, క్షేత్ర అధికారులు క్రియాశీలకంగా ఉంటూ, పనుల్లో రోజువారీ ప్రగతి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు నిరంతర సమీక్షలు చేస్తూ, పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలన్నారు.ఈ సమీక్ష లో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లాలోని ఎంపిడిఓ లు, తహాశీల్దార్లు, హౌజింగ్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట పట్టణం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం వి సి కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు కావలసిన భూసేకరణ నిమిత్తం ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇరిగేషన్, రైల్వే, ఇండస్ట్రియల్ పార్క్ మొదలగు అభివృద్ధి పనులకు కావలసిన భూమి నిమిత్తం భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, ఆర్డీవోలు వేణుమాధవ్, శ్రీనివాసులు, సూర్యనారాయణ, ఇ ఇ, డి ఇ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిల పాదయాత్రలో పాల్గొన్న తలపా దామోదరం రెడ్డి



మనప్రజాప్రతినిధి// శ్రీకాళహస్తి: అనంతపురం జిల్లా నందు సిపిఐ పార్టీవారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమును కొనసాగించాలని చేస్తున్నటువంటి పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ ఆంధ్ర ప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి గారు పాల్గొన్నటువంటి పాద యాత్రలో పాల్గొన్న శ్రీకాళహస్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి.తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగింపు కొరకు కాంగ్రెస్ పార్టీ ఎటువంటి ఉద్యమాలకైనా వెను కాడబోదని ఈ పథకం పేద ప్రజల వలసలు ఆపినటువంటి గొప్ప పథకం అని పేద ప్రజలకు సంజీవని వంటిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్తలు, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా సీఎంఆర్ఎఫ్..

### మేళ్ళచెరువు మండల కేంద్రం పరిధిలోని వేపలమాధవరం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు అండగా నిలిచిన ప్రభుత్వం



మనప్రజా ప్రతినిధి// మేళ్ళచెరువు:మేళ్ళచెరువు మండల కేంద్ర పరిధిలోని వేపాలమాదారం గ్రామానికి చెందిన షేక్ సహన షేక్ జన్నీ భోగాల సైదిరెడ్డి షేక్ మస్తాన్ గుజ్జుల హాలీవేలి ఇటీవలే అనారోగ్యంతో చికిత్స చేయించుకొని సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా వారికి 275500 విలువగల చెక్కులు మంజూరు కావడంతో గ్రామ సర్పంచ్ కుక్కల కనకయ్య ఉప సర్పంచ్ మాల్రెడ్డి కృష్ణారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డికి చెక్కులు మంజూరుకు కృషి చేసిన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## అన్ని గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో..



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,మద్దూరు,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం,రైతులకు అందుబాటులో ఉండే విధంగా అన్ని గ్రామాలలో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వడ్ల కొనుగోలు వెంటనే చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున మద్దూరు మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల మహాసభ బెజాడి మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కడం లేదని,విత్తనాలు,పురుగు మందులు,ఎరువులలో రైతుకు మోసం జరుగుతుందని, పంటల బీమా వర్తించకపోవడం, ప్రభుత్వం నుంచి సబ్సిడీలు అందకపోవడం, బ్యాంకు రుణాలు అందకపోవడం,ఈ విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమాన్ని పూర్తిస్థాయిలో ఆలోచించడం లేదని రాబోయే రోజుల్లో వ్యవసాయాన్ని కార్పొరేట్ బడా పెట్టుబడిదారులకు అప్పగించాలని చూస్తున్నారని,ఈ కార్పోరేటు విధానం వల్ల రైతాంగానికి పెద్ద ఎత్తున నష్టాలు వచ్చే విధంగా ప్రభుత్వ విధానాలను రూపొందించి అమలు చేస్తున్నదని రాబోయే రోజుల్లో రైతులను తమ భూము నుండి వేరు చేయాలని చూస్తున్న మోడీ ప్రభుత్వ కుట్రలను ఎండగట్టాలని,ఇటీవల తెచ్చిన కిసాన్ కపాస్ యాప్ ను,యూరియా యాప్ ను,నూతన విత్తన చట్టాన్ని,నూతన విద్యుత్తు సవరణ బిల్లును ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.అదేవిధంగా ప్రస్తుతం రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వెంట వెంటనే రైతుల వరి ధాన్యాన్ని కాంటాలు పెట్టి కొనుగోలు ప్రారంభించాలని గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినాప్పటికీ కొనుగోల్ల ను వెంటనే చేపట్టనందున ఇరవై ఐదు రోజుల నుండి రైతులు తమ ధాన్యాన్ని కల్లాలలో పోసినప్పటికీ కాంటాలు ప్రారంభించక అనేక విధములుగా రైతులు నష్టపోయారని ఈ ఎండాకాలం సీజన్లో మార్కెట్కు వచ్చిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం వెంటనే అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం కొనుగోలును చేపట్టాలని ఐకెపి, కో–ఆపరేటివ్ సొసైటీల ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు,హమాలీ కార్మికులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించాలని,డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షులుగా బెజాడి మల్లారెడ్డి,ఉపాధ్యక్షులుగా జక్కుల ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా నారదాసు కనకయ్య,సహాయ కార్యదర్శిగా పిట్టల నరేష్,వేల్పుల విజయ్,కోశాధికారిగా గాజుల చందు,సభ్యులుగా మిట్టపల్లి రాజు,తరిగొప్పుల బుచ్చయ్య,గోరుకంటి నరసింహులు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాబోయే రోజుల్లో తెలంగాణ రైతు సంఘం మద్దూరు మండల ఈ నూతన కమిటీ మద్దూరు మండలంలోని రైతుల సమస్యలపై స్పందిస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై పోరాడుతుందని తెలంగాణ రైతు సంఘం నిర్వహించే పోరాటాల్లో మద్దూరు మండల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. ఇందులో సిఐటియు మండల కన్వీనర్ ఎండి షఫీ, సాయిలు,తదితరులు పాల్గొనడం జరిగింది.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం




మనప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం,దుల్మిట్ట మండలం,తోర్నాల గ్రామానికి చెందిన ప్రతిభావంతమైన విద్యార్థి జాతీయస్థాయిలో నిర్వహించబడుతున్న అండర్-14 సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణం .ఈ సందర్భంగా ఆ విద్యార్థి ప్రయాణ ఖర్చులు, వసతి మరియు ఇతర అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.విద్యార్థి భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ,దేశానికి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము.ఈ కార్యక్రమంలో డివో.తాళ్లపల్లి బిక్షపతి గౌడ్,ఎస్ ఓ.సర్పంచ్ చొప్పరి రాము,ఎస్ ఓ.గోనెపల్లి ఐలయ్య గౌడ్,ఎస్ ఓ.మాదూరి శ్యామ్ సుందర్,చేర్యాల ఏరియా ఇంచార్జ్ డాకూరి వెంకట్ రెడ్డి,దుల్మిట్ట.జెడ్పిహెచ్ఎస్. హెచ్ఎం.కరుణాకర్ రెడ్డి,ఉపాధ్యాయులు,గ్రామ నాయకులు,పాల్గొన్నారు.

## గోదాముల నిర్మాణంలో ప్రభుత్వం విఫలందుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మెదక్ జిల్లా నార్సింగి,/చేగుంట ఏప్రిల్ 10:మెదక్ జిల్లా, దుబ్బాక నియోజకవర్గం నార్సింగి మండల పరిధిలోని నార్సింగి, పెద్ద తండా, నర్సంపల్లి గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించి వరి ఉత్పత్తిని గణనీయంగా పెంచడంతో పాటు, ధాన్యం నిల్వ కోసం భారీగా గోదాములను నిర్మించామని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు ఒక్క గోదాము కూడా నిర్మించకపోవడం దురదృష్టకరమని, సరైన వసతులు లేక రైతులు రోడ్లపైనే ధాన్యం నిల్వ చేస్తూ, రైస్ మిల్లుల ముందు కుప్పలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మూడు ఏళ్ల బడ్జెట్లలో వ్యవసాయ రంగానికి, గోదాముల నిర్మాణానికి సరైన కేటాయింపులు చేయలేదని ఆరోపిస్తూ, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి మండల కేంద్రంలో పిఏసిఎస్ ఐకేపీ ద్వారా కొనుగోలు చేసే ధాన్యం భద్రపరిచేందుకు తగిన గోదాములు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" లో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత ప్రత్యేక కార్యక్రమం

మునిపల్లి ఏప్రిల్ 10 ( మన ప్రజా ప్రతినిధి):ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" లో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత ప్రత్యేక కార్యక్రమాలు ఏప్రిల్ 13 నుండి 18 వరకు 6 రోజుల పాటు గ్రామాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశా అనుసారం, ఈరోజు మండలంలోని రాజకీయ నాయకులతో, సర్పంచ్లతో మునిపల్లి ఎస్ఐ గారు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహించనున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమాల, ప్రతి గ్రామంలో గ్రామ సర్పంచ్, యువకులతో గ్రామ స్థాయి రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి, ఆయా గ్రామాలలో ఉన్న రోడ్డు భద్రత సమస్యలను గుర్తించి, ప్రమాద నివారణ చర్యలు చేపడుదాం.ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు డిఫెన్సివ్ డ్రైవింగ్ విధానాలను పాటించాలని, ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు చూపిస్తూ అవగాహన కల్పించడం ,గ్రామాల్లో గోడలపై వాల్ పెయింటింగ్లు వేయిస్తూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్నట్లు. అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు, విద్యార్థులు, డ్రైవర్లు, స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొని,